క్లుప్తంగా

శ్రీవారికి అలంకారం

సత్తెనపల్లి: ధనుర్మాసం పురస్కరించుకొని వడ్డవల్లి రామాలయం వేంకటేశ్వరస్వామి దేవాలయం, రైల్వే స్టేషన్ రోడ్ లోని అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయం, ఐదులాంతర్ల సెంటర్‌లోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయం, కట్టమూరివారి వీధిలోని కోదండ రామాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారికి జగన్మోహనాకార సుందర రూప అలంకారం చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

పెదకూరపాడు: పెదకూరపాడు సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ గుంటూరు రఘువర్మ మాట్లాడుతూ మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినెలా స్కానింగ్‌లకు వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం శుభ పరిణామమన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, కిరణ్‌కుమార్, ప్రసాద్, డాక్టర్ వెలుగొండారెడ్డి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

సత్తెనపల్లి: ఆర్టీసీ ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అందించేందుకు ఈ నెల 10న డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సత్తెనపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్ర మం నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్ర యాణికుల సమస్యలు, మెరుగైన సేవలకు 9959225429 నెంబరుకు ఫోన్ చేసి తమ సలహాలు, సూచనలు అందించాలని ఆయన కోరారు.

ఓటర్ల జాబితా సవరణపై అపోహలు వద్దు : ఆర్డీఓ

సత్తెనపల్లి: ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీల నాయకులు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని సత్తెనపల్లి ఆర్డీఓ బీఎల్ఎస్ రాజకుమారి అన్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఉన్న డబుల్ ఎంట్రీ ఓట్లు, డెత్ ఓటర్లు, పర్మినెంట్ మైగ్రేషన్ ఓటర్లను పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. వాటి వివరాలను ఇప్పటికే ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ముందుగా చెప్పినట్లు సవరించిన ఓటర్ జాబితాను ఈ నెల 5వ తేదీన ప్రచురించాల్సి ఉందని, అయితే ఆ తేదీని ఈ నెల 22వ తేదీకి పొడిగించడం జరిగిందన్నారు. ఈ విషయం తెలియక ఓటర్ల జాబితాలో ఓట్ల తొలగింపు జరగలేదని కొందరు అపోహ పడుతున్నారన్నారు. పూర్తిస్థాయిలో సవరించిన జాబితాను ఎన్నికల కమిషన్ ఈ నెల 22వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, నియోజకవర్గంలోని ఏఈఆర్వోలు, ఎన్నికల సహాయకులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

రాజుపాలెం: మండలంలోని మొక్కపాడు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ ఇందిరప్రసాద్(పిల్లల డాక్టర్), డాక్టర్ ప్రేమ్‌శేఖర్(ఆర్థోపెడిక్), డాక్టర్ సాయికృష్ణ(జనరల్)లు 255 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. కంటి వైద్యులు షేక్ మున్నీరు 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లకు సిఫార్స్ చేశారు. బీపీ, షుగర్ కలిగిన వారికి పరీక్షలు నిర్వహించి 15 రోజులకు సరిపడ మందులను పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రవితేజనాయక్, హెల్త్ సూపర్‌వైజర్లు జీవన్‌రావు, ఉషారాణి, ఎంఎల్‌పీలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పురుగుమందుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

అమరావతి: స్థానిక శ్రీ కృష్ణ ఎంటర్ ప్రైజెస్‌లో అనుమతులు లేకుండా, రికార్డ్స్ లేకుండా పురుగు మందులు, ఎరువులు అమ్ముతున్నారన్న సమాచారంతో రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాలతో గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో తనిఖీలు చేయగా కొన్ని పెస్టిసైడ్, ఫర్టిలైజర్ స్టాక్‌కు ప్రిన్సిపల్ సర్టిఫికెట్, ఓ.ఫామ్ లేనందున, రూ.3,62,458 విలువ గలిగిన 365 లీటర్ల పురుగు మందులు, ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామ చంద్రయ్య పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ముప్పాళ్ళ: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 10వ తేదీన జరుగుతుందని ఎంపీడీఓ పి.పుట్టారెడ్డి మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు హాజరవుతారని, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

అన్నిరంగాల్లో అగ్రగామిగా రాష్ట్రం

- పేద వర్గాలకు జీవన భరోసా కల్పిస్తున్న సీఎం వైఎస్ జగన్
- ఇంటివద్దకే పారదర్శకంగా పింఛన్
- లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీలో మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద వృద్ధురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: రాష్ట్రం అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉండాలని తద్వారా ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం సత్తెనపల్లి రూరల్ మండల లబ్ధిదారులకు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్ల పంపిణీలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సభకు ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్ బీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కులాలు, పార్టీలను చూసి గత జన్మభూమి కమిటీలు లాగా పింఛన్ మంజూరులో అక్రమాలు, అన్యాయాలు చేయకుండా వలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఒకటో తేదీనే పారదర్శకంగా ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట మేరకు రూ. 3 వేలకు పింఛను పెంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ మంజూరు వయసు 65 ఏళ్ల ఉండేదని, కొత్త పెన్షన్ పొందాలంటే క్లస్టర్లో ఎవరైనా చనిపోవాల్సిన దుస్థితి ఉందన్నారు. జన్మభూమి కమిటీని ప్రసన్నం చేసుకోవాలని, పింఛనుగా అందజేసే సొమ్ము కేవలం రూ.1000 మాత్రమే ఉండేదన్నారు. నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆ పరిస్థితులను మార్చి పింఛన్ అర్హత వయసును 60 ఏళ్లకు తగ్గించడం జరిగిందన్నారు. అర్హత ఉంటే కొత్త పెన్షన్ ఎప్పుడైనా పొందవచ్చని, ఇంటి వద్ద నుంచే వలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటి వద్ద పెన్షన్ డబ్బు అందుకో వచ్చునన్నారు. సత్తెనపల్లి రూరల్ మండల పరిధిలో 11,083 మందికి ప్రతి నెలా రూ.3.29 కోట్లు పింఛన్ల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం భవిష్యత్తులో కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రూ. 3 వేలు పింఛన్లు, కొత్త పింఛన్లు లబ్ధిదాలరులకు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమ రావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయ భాస్కరరెడ్డి, వైఎస్ ఎంపీపీ బూతుకూరి లక్ష్మీ, పాకాలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, అబ్బూరు సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ, ఎంపీడీఓ జీవీ సత్య నారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రెడ్డిగూడెంలో పెంచిన పింఛన్ అందిస్తున్న ఎంపీపీ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్

రెడ్డిగూడెంలో...

రాజుపాలెం: మండలంలోని రెడ్డిగూడెం గ్రామ సచివాలయంలో పింఛన్‌ల లబ్ధిదారులకు పెంచిన రూ.3వేల పింఛన్‌ను ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డిలు మంగళవారం అందించారు. 385 మంది పింఛన్‌దారులకు రూ.3వేలు చొప్పున అందించారు. సర్పంచ్ జరీనాతాజ్‌సాదుల్లా, మార్కెట్ యార్డు డైరెక్టర్, ఎస్‌కే బాషా, వైఎస్సార్ సీపీ మండల మైనార్టీ కన్వీనర్ సుభానీ, మాజీ సర్పంచ్ సయ్యద్‌ఖాసీ, గ్రామ సచివాలయాల కన్వీనర్ సైదా, నాయకులు కుంకలగుంట ఈసూబ్, ఎస్‌కే బికారీ, ఎస్‌కే బికిల్ మౌలాలీ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): తెలుగు సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకే ముగ్గుల పోటీలను ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ఈ పోటీలకు మహిళలనుంచి విశేష ఆదరణ లభిస్తుందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో జరిగిన వైఎస్సార్ సంక్రాంతి గ్రామీణ మండల స్థాయి ముగ్గుల పోటీలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతి ఇళ్ల వద్దకే పంపిస్తున్నామన్నారు. పోటీలలో వెనుకబడిన వారు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో జరిగే పోటీలను పరిశీలించారు. పోటీల్లో ఐదుగురు విజేతలను ప్రకటించారు. 12వ తేదీన సత్తెనపల్లిలో జరిగే నియోజకవర్గస్థాయిలో పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

విజేతల వివరాలు ...

ఎ.నాగలక్ష్మి, చాగంటివారిపాలెం(ప్రథమ), పి.సుజాత, మాదల(ద్వితీయ), టి.భాగ్యలక్ష్మీ, దమ్మాలపాడు(తృతీయ), ఎస్.రత్నకుమారి, మాదల (నాల్గవ), ఎం.లక్ష్మీతిరుపతమ్మ కుందురువారిపాలెం(ఐదవ) స్థానాల్లో నిలిచారు. మొదటి బహుమతిగా రూ.25వేలు, రెండవ బహుమతిగా 15వేలు, మూడవ బహుమతిగా రూ.10వేలు, నాల్గవ బహుమతిగా రూ.5వేలు, ఐదవ బహుమతిగా కన్సోలేషన్ అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డా.గీతాహాసంతి, వైఎస్సార్ సీపీ నాయకులు పక్కాల సూరిబాబు, ఎంజేఎం రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ కళ్ళం శివరామిరెడ్డి, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, శిరిగిరి గోపాలరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, యనమాల సింగయ్య పాల్గొన్నారు.



చాగంటివారిపాలెంలో ముగ్గులను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లిలో...

సత్తెనపల్లి: సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా మహిళలు రంగవల్లులు దిద్దారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని సుగాలి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సత్తెనపల్లి రూరల్ మండల వైఎస్సార్ సంక్రాంతి గ్రామీణ ముగ్గుల పోటీలు మంగళవారం నిర్వహించారు. గ్రామస్థాయి పోటీల్లో విజేతలైన 55 మంది మహిళలు పోటీల్లో ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం ఎ.అరుణ (పాకాలపాడు), ద్వితీయ స్థానం పి.రాజ్యలక్ష్మి (అబ్బూరు), తృతీయ స్థానం ఎ.సునీత (ధూళిపాళ్ల), చతుర్థ స్థానం టి.రేణుక (గోగులపాడు), 5వ స్థానం పి.అనురాధ (గుడిపూడి) కైవసం చేసుకున్నారు. ఈ పోటీలను మంత్రి అంబటి రాంబాబు పరిశీలించి విజేతలతో పాటు ముగ్గుల పోటీల్లో భాగస్వాములైన మహిళలను అభినందించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, పోటీల కోఆర్డినేటర్ కొణతం స్వాతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర గతిని మార్చిన ప్రజాసంకల్పయాత్ర

యాత్ర ఐదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సంబరాలు



కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నంబూరు వసంతకుమారి

క్రోసూరు: ప్రజా సంకల్పయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం వైఎస్సార్ సీపీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సతీమణి వసంతకుమారి పాల్గొన్నారు. భారీ కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వసంతకుమారి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ, సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రజల్లో తరగని అభిమానం ఉందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో అన్నివర్గాల ప్రజల్ని కలుసుకుని, వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకిచ్చిన అన్ని హామీలను వెనకడగువేయకుండా అమలు చేయటం దేశ చరిత్రలోనే ప్రథమమన్నారు. అదేవిధంగా దేశంలోని అనేక రాష్ట్రాలు సీఎం జగన్ అమలు చేసిన కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ షేక్ జమీలా గఫూర్, వెలది అప్పారావు, సర్పంచ్ మల్లా చందమామ, వేణుగోపాలరెడ్డి, వేజండ్ల రవి, షుకుర్, అనుముల కోటిరెడ్డి, గార్లపాటిదాసు, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

భద్రతా ఏర్పాట్లు పరిశీలన



నకరికల్లు: మండలంలోని గుండ్లపల్లి సమీపంలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇండో–ఇజ్రాయిల్ ప్రాజెక్టు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనుండడంతో సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ బందోబస్తు ఏర్పాట్లపై శనివారం పర్యవేక్షించారు. శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఇజ్రాయిల్ రాయబారి నార్ గిలోన్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వ్యవసాయం, సహకారశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ గోపాలకృష్ణ ద్వివేది, పొలిటికల్ డొమెస్టిక్ ఎడ్వయిజర్ ఎంబసీ ఆఫ్ ఇజ్రాయిల్ హదాస్ బక్స్టట్, ఎంఐడీహెచ్, ఎంఓఏ జాయింట్ సెక్రెటరీ ప్రియరంజన్, హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తదితరులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, రాకపోకలకు అంతరాయం లేకుండా తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు సీఎం జగన్ కృషి

సత్తెనపల్లిలో ఘనంగా జన భాగిధారీ

సత్తెనపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్ అన్నారు. జన భాగీదారీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మూడో సచివాలయంలో మంగళవారం బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగూర్ మీరాన్ మాట్లాడుతూ ఈ నెల 19న 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఆవిష్కరించనున్న నేపథ్యంలో వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారన్నారు. అనంతరం రాజ్యాంగం ప్రవేశికను చదివి వినిపించి రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, మున్సిపల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు. పట్టణంలోని 10వ సచివాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి 21, 22 వార్డుల కౌన్సిలర్లు కాకుమాను రవి, శెట్టి ఆనంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మేనేజర్ ఎన్. సాంబశివరావు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు. పట్టణంలోని 13వ సచివాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు బండి మల్లికార్జునరెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు (బుల్లోడు) పూలమాల లు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని 2వ సచివాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అ నంతరం సచివాలయం సిబ్బందితో కలిసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాగుర్‌మీరాన్, పట్టణ అధ్యక్షుడు మౌలాలి

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం సహించేది లేదు

డ్వామా పీడీ జోసఫ్‌కుమార్



ఉపాధి పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

అచ్చంపేట: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే సహించేది లేదని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. 2022 ఏప్రిల్ 1 నుంచి మార్చి 31, 2023 వరకు మండలంలో జరిగిన పనులపై గతనెల 26 నుంచి ఈనెల 9వరకు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. పనులు జరిగాయా లేదా అనే విషయంపై తనిఖీ బృందాల ఆరా తీశారన్నారు. అయితే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు పనులు కల్పించడంలో ఫీల్డు అసిస్టెంట్లు అలసత్వం వహించినట్లు అర్థమవుతుందన్నారు. విధులు సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఆశయాల మేరకు వలసలు నివారించాలని, గ్రామాలలో కోరిన పనులు ఎంపికచేసి పనుల సంఖ్యను ఇంకా పెంచాలని సూచించారు. తనిఖీ బృందాలు సేకరించి విషయాలపై ప్రజా వేదికలో ప్రస్తావించారు. గత యేడాది కాలంగా మండలంలో 1271 ఉపాధి పనులకు గాను రూ.5,39,51,375 చెల్లించడం జరిగిందన్నారు. అందులో వేతనాల కింద రూ.4,71,42,795లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.68,08,580లు చెల్లించినట్లు చెప్పారు. కొద్దిపాటి వ్యత్యాసాలు తప్ప అన్ని గ్రామాలలో పనులు సక్రమంగానే జరిగాయన్నారు. నిర్లక్ష్యం వహించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పెనాల్టీలు విధించామన్నారు. జిల్లా విజిలెన్స్ అధికారి టి.వి.విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, పెదపాలెం మాజీ సర్పంచి నెల్లూరి చంద్రబాబు, ఏపీఓ నాగ శ్రీనివాసరావు, జిల్లా రిసోర్స్ పర్సన్స్, మండల రిసోర్స్ పర్సన్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో సర్కారు ఆస్పత్రి

- మారనున్న 'పేదల దేవాలయం' రూపురేఖలు
- వైద్యశాల అభివద్ధికి రూ.కోటి మంజూరు చేయనున్న గెయిల్ కంపెనీ
- మోకాళ్ల మార్పిడి, ఇతర ఆధునిక ఆపరేషన్ థియేటర్ల ఏర్పాటు
- 'గెయిల్' ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి: ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు మహర్దశ పట్టనుంది. సర్కారు ఆసుపత్రి రూపురేఖలు మారిపోనున్నాయి. ప్రభుత్వ కృషి, మంత్రి అంబటి రాంబాబు చొరవ, విశేషమైన కృషితో గెయిల్ (సహజవాయు ఉత్పత్తి) సంస్థ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) గ్రాంట్ రూ.కోటిలను మంజూరు చేయనుంది. గతంతో పోల్చుకుంటే ఇప్పటికే ప్రభుత్వ ఏరియా వైద్యశాలను సమగ్రంగా అభివృద్ధి చేసిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే మంత్రి గెయిల్ కంపెనీతో చర్చించి గ్రాంట్ సాధించారు.

గెయిల్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష....

గెయిల్ సంస్థ ప్రతినిధులు రమేష్, ఉపేంద్రలతో మంగళవారం పట్టణంలోని ఏరియా వైద్యశాలలో మంత్రి అంబటి రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ. కోటి గ్రాంటును అందించేందుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేయటంతో అభివృద్ధి కమిటీతో కలిసి వైద్యశాలకు ఏమేమి అవసరతలు ఉన్నాయో అడిగి తెలుసుకుని సదరు ప్రతినిధులకు సమగ్ర నివేదికను అందించారు. దీనిలో భాగంగా మోకాలు మార్పిడికి అవసరమైన ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, నేత్ర, గర్భిణుల ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, రక్షిత మంచినీటి ప్లాంట్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ చైర్స్ కొనుగోలు, వ్యాక్సిన్‌లు ఇతర ఖరీదైన ఇంజక్షన్లు నిల్వచేయగల రిఫ్రిజిరేటర్లకు, పట్టణంలోని మూడు అర్బన్ హెల్త్ క్లినిక్‌ల అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి విశేషమైన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నాడు–నేడు పథకాన్ని వైద్యశాలకు వర్తింప జేసి వనరులను, వసతులను కల్పించిందన్నారు. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో గతంతో పోల్చుకుంటే సమూల మార్పులు తీసుకొచ్చామన్నారు. గెయిల్ కంపెనీ అందిస్తున్న సామాజిక నిధులతో వైద్యశాలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. కంపెనీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అభివృద్ధి కమి టీ సభ్యులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో గెయిల్ సంస్థ ప్రతినిధులను ఘనంగా సత్కరించి సన్మానించారు. వైద్యశాల తరపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ బి.లక్ష్మణరావు, ఆర్ఎంఓ శోభారాణి, అభివృద్ధి కమిటీ సభ్యుడు షేక్ కరీం, వైద్యులు, తదితరులు ఉన్నారు.

నిత్య సాధనతో క్రీడల్లో రాణింపు



క్రీడా పరికరాలు అందిస్తున్న వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్

సత్తెనపల్లి: నిత్యం సాధన చేయడం వలన క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించ వచ్చని మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరావు నాయక్ అన్నారు. పట్టణంలోని 2వ సచివాలయంలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల్లో సచివాలయ స్థాయిలో గెలుపొందినవారికి మంగళవారం క్రీడా పరికరాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను నిర్వహిస్తుందన్నారు. మున్సిపల్ మేనేజర్ ఎన్.సాంబశివరావు, క్రీడాకారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

నేడు ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలు

క్రోసూరు: క్రోసూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో బుధవారం ఉదయం నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు ప్రారంభమవుతాయని ఎంపీడీఓ బి.మహేష్ మంగళవారం తెలిపారు. క్రికెట్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, టెన్నిస్ ఆటలకు ఒక్కో సచివాలయం నుంచి రెండు జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 150 జట్లు పోటీల్లో పాల్గొననున్నాయన్నారు. పోటీలలో గెలిచిన జట్లు నియోజకవర్గస్థాయిలో ఆడుతారన్నారు. ఆటలకు సంబంధించిన మెటీరియల్, డ్రెస్‌లను ఆయా జట్లకు పంచాయతీ కార్యదర్శుల ద్వారా అందజేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ మృతి

క్రోసూరు: మండలంలోని నాగవరం గ్రామానికి చెందిన రైతు చిమటా ఏడుకొండలు(48) ఏడవ తేదీ సాయంత్రం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స నిమిత్తం సత్తెనపల్లిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన నివేదిక మేరకు ఎస్ఐ వి.నరసింహులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు మంగళవారం తెలిపారు.

అక్రమ మద్యం విక్రేత అరెస్ట్

క్రోసూరు: మండలంలోని పీసపాడు గ్రామానికి చెందిన గొర్రెపాటిబాబు అనేక వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి అతనిని అదుపులోకి తీసుకున్నామని క్రోసూరు ఎస్ఐ వి.నరసింహులు మంగళవారం తెలిపారు. అతని వద్ద 29 మద్యం సీసాలు స్వాధీనపరుచుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

14న ఉత్తమ రైతులకు పురస్కారాలు

క్రోసూరు: క్రోసూరు మండల రైతు రక్షణదళం(ఫార్మర్స్ సెక్యూరిటీ ఫోర్సు) సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన మండలంలోని ఉత్తమ సాగుబడి రైతులకు పురస్కారాలు అందచేస్తున్నట్లు సంఘం ప్రతినిధులు మంగళవారం తెలిపారు. ప్రతి గ్రామం నుంచి రైతులను ఎంపిక చేసి వారి శ్రమకు గుర్తుగా పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలో సుమారు 60 మంది రైతులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

'వైఎస్సార్ పశుబీమా'ను సద్వినియోగం చేసుకోండి

అచ్చంపేట: వైఎస్సార్ పశుబీమా పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకృతి వైపరీత్యాలవల్ల జరిగే ప్రమాదాలను నివారించుకోవాలని పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి డాక్టర్ స్వాతీదేవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ పథకం ద్వారా ఎద్దులు, గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు వంటి మూగజీవులకు బీమా చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. బీమా కాలం 3సంవత్సరాలు అమలులో ఉంటుందన్నారు. అనుకోని పరిస్థితులలో మూగజీవాలు మృతిచెందితే ఎంతమొత్తానికి బీమా చేయించుకుంటుమో అంతేమొత్తం నేరుగా కాపరుల బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బీపీఎల్ లబ్ధిదారులు బీమా ప్రీమియంలో తమ వాటాగా 20శాతం, ఏపీఎల్ లబ్ధిదారులకు 50 శాతంగా చెల్లించవలసి ఉంటుందన్నారు.

సంక్రాంతి సంబరాలు విజయవంతం చేయాలి

పెదకూరపాడు: నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరావు, నంబూరు వసంతకుమారి దంపతులు మంగళవారం తెలిపారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఈనెల 11, 12 తేదీల్లో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. 11న మధ్యాహ్నం 2 గంటలకు క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డుతోపాటు, పెదకూరపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అమరావతి రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తారన్నారు. ఈనెల 12న మధ్యాహ్నం 2 గంటలకు అచ్చంపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, బెల్లంకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీల్లో పాల్గొనేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజులు లేవని, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక బహుమతులు అందజేస్తారన్నారు. మొదటి బహుమతి రూ.40వేలు, రెండో బహుమతి రూ.25వేలు, మూడో బహుమతి రూ.15వేలు, నాల్గో బహుమతి రూ.10వేలు, ఐదో బహుమతి రూ.5వేలు అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ముగ్గులకు సంబంధించిన మెటీరియల్ వారే తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గంలో మహిళలందరూ పాల్గొని సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలని కోరారు.